భోజన ప్రియులకు...

# 'లేస్' పొటాటో చిప్స్

హైదరాబాద్, అక్టోబర్ 29: "మీకు అత్యంత ప్రీతిపాత్రమైన రుచి ఏమిటి?" అంటోంది లేస్. భారతదేశపు అగ్రశ్రేణి పొటాటో చిప్స్ బ్రాండ్ అయిన లేస్ "మీ అభిరుచి మాకు ఇవ్వండి" అనే సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. "మీ అభిరుచిని మాకు ఇవ్వండి" అనే ఈ సరికొత్త, వినూత్న పథకం ద్వారా లేస్ భారతదేశపు రుచులతో




సరికొత్త పొటాటో చిప్స్ తయారు చేయనుందని, ఈ అవకాశం వినియోగదారులు తమకు ఇష్టమైన రుచిలో పొటాటో చిప్స్‌ను ఉత్పత్తి చేసే ప్రక్రియతో భాగస్వామి కావడమే కాక లేస్ అందించే బహుమతులతో భాగ్యవంతులు కూడా కావచ్చునని, దీనిలో విజేత రూ. 50 లక్షల నగదు బహుమతిగా పొందడంతో పాటు, ఈ సరికొత్త ఉత్పత్తి వార్షిక అమ్మకాల్లో నుండి ఒక శాతం వాటా కూడా పొందే అవకాశం లభిస్తుందని, ఈ సరికొత్త రుచుల చిప్స్ 2010 మే నెలలో మార్కెట్‌లో విడుదల చేయాలని సంకల్పించామన్నారు. ప్రముఖ చెఫ్ మరియు ఎన్‌డిటివి గుడ్ టైమ్స్ యాంకర్ ఆదిత్యబాల్, ఎగ్జిక్యూటివ్ క్రియేటివ్ డైరెక్టర్ మరియు జెడబ్ల్యూటి వైస్ ప్రెసిడెంట్ అనూజ చౌహాన్, పెప్సికో ఇండియా పరిశోధనా అభివృద్ధి విభాగం డైరెక్టర్ డాక్టర్ టిఎస్ఆర్ మురళి ఆధ్వర్యంలో ఈ పోటీ విజేత ఎంపిక జరుగుతుందని, న్యాయ నిర్ణేతల్లో ఒక్కొక్కరు రుచిలో నిపుణులు ఈ సందర్భంగా పెప్సికో ఇండి (ఫ్రిటో లే ఇండియా డివిజన్) మార్కెటింగ్ డైరెక్టర్ దీపికా వారియర్ మాట్లాడుతూ, "భారత దేశంలోని విభిన్న రుచులను పరిగణలోకి తీసుకున్నప్పుడు ఈ పోటీ మరింత ఆకర్షణీయంగా ఉంటుందని, దేశంలోని కోట్లాది మంది తమ అభిరుచులు, రుచులు, ఇష్టాలను పంచుకునే అవకాశం లభిస్తుందని, వ్యక్తిగతంగా, భారతదేశం ఎటువంటి సరికొత్త రుచిని అందిస్తుందో చూడాలని, ఉత్సాహంగా ఉన్నాను," అన్నారు. లేస్ అంబాసిడర్, ప్రముఖ బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ మాట్లాడుతూ, "లేస్‌లో నాకు నచ్చిన చిప్స్ నేను తీసుకున్నట్లే, దేశంలోని ప్రతి ఒక్కరికీ తమకు నచ్చే రుచి ఉంటుందని, ఈ పోటీ ఎలా జరుగుతుందో అనే ఆతృత నాకూ వ్యక్తిగతంగా ఉందని, ఒక ఉత్కంఠభరితమైన పోటీకి కావలసిన అంశాలన్నీ ఇందులో ఉన్నాయని, మీ రుచిని మాకు ఇవ్వండి అనే ఈ పోటీని విస్తృతంగా మార్కెటింగ్ చేసి వినియోగదారులకు చేరువ అయ్యేందుకు కృషి చేస్తున్నాం", అన్నారు.